www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 9 నవంబర్ 2023
5
అన్నమయ్య

ఎల్‌ఎల్‌బి పరీక్ష ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలోని ఎల్‌ఎల్‌బి మూడు, ఐదేళ్ల సెమిస్టర్, బాచిలర్ ఆఫ్ ఫైన్‌ఆర్ట్స్ పరీక్షల ఫలితాలను విశ్వవిద్యాలయ విసి ఆచార్య చింతా సుధాకర్ తన చాంబర్లో విడుదల చేశారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వై.పి.వెంకటసుబ్బయ్య, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్.ఈశ్వర్‌రెడ్డితో కలిసి పరీక్షల ఫలితాలపై చర్చించారు. అనంతరం ఫలితాల గురించి విసి మాట్లాడుతూ సెప్టెంబర్‌లో జరిగిన పరీక్షల ఫలితాలను త్వరితగతిని విడుదల చేసేందుకు కృషి చేసిన పరీక్షల విభాగాన్ని అభినందించారు. మూడేళ్ల ఎల్‌ఎల్‌బి 2వ సెమిస్టర్ 339 మంది హాజరు కాగా 190 మంది ఉత్తీర్ణత (56.05 శాతం) సాధించారని తెలిపారు. ఐదేళ్ల ఎల్‌ఎల్‌బి కోర్సులో 6వ సెమిస్టర్ పరీక్షలు 72 మంది రాయిగా 40 మంది (55.56 శాతం) ఉత్తీర్ణత సాధించారన్నారు. 8వ సెమిస్టర్‌లో 111 మంది హాజరు కాగా 78 మంది విద్యార్థులు (70.27 శాతం) పాసయ్యారని వివరించారు. 10వ సెమిస్టర్ లో 126 మంది విద్యార్థుల పరీక్షలు రాయగా 106 మంది (84.13 శాతం) ఉత్తీర్ణులయ్యారని చెప్పారు. బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ 2,4,6 సెమిస్టర్ల లో 100 శాతం ఉత్తీర్ణత లభించిందని తెలిపారు. పరీక్షల విడుదల కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ సహాయ అధికారి డాక్టర్ సుమిత్ర పాల్గొన్నారు.

విద్యా సంస్థల బంద్ విజయవంతం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

విద్యార్థి యువజన సంఘాలు ఉక్కు రక్షణ, ఉక్కు సాధన కోసం నిర్వహించిన బంద్ విజయవంతమైంది. బుధవారం జిల్లాలో అన్ని విద్యా సంస్థలు బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. విద్యా సంస్థలు మూతపడ్డాయి. విశాఖ ఉక్కు రక్షణ, కడప ఉక్కు నిర్మాణం కోసం ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇచ్చిన బంద్ చేపట్టారు. కేజీ టు పీజీ వరకు ప్రయివేట్ విద్యా సంస్థలు ముందుగానే విద్యార్థులకు సెలవు ప్రకటించాయి. ప్రభుత్వ విద్యా సంస్థలను విద్యార్థి, యువజన సంఘాల నాయకులు వెళ్లి బంద్‌కు మద్దతి ఇవ్వమని కోరగానే అన్ని సంస్థలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రమణ, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు, యువకుల 32 మంది బలిదానాలతో, వామపక్ష పార్టీల ఎంపీల రాజీనామాలతో సోవియట్ యూనియన్ సహకారంతో ఏర్పడిన విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ ఆలోచనను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 25 మంది ఎంపీలను గెలిపిస్తే కేంద్రం మెడలు వంచుతానన్న జగన్మోహన్‌రెడ్డి రోజు ఢిల్లీ కేంద్రం ముందు మోకరిల్లుతున్నారని విమర్శించారు. ఉక్కు రక్షణ కోసం పనిచేయడం లేదని ఆరోపించారు. ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం, జనసేన పార్టీ సైతం విశాఖ ఉక్కు రక్షణ అత్యంత వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో ఉక్కు నిర్మాణం కోసం ఏ మాత్రం కృషి చేయడం లేదని తెలిపారు. ఇలాగే వ్యవహరిస్తే రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పక్షాలకు విద్యార్థులు, యువకులు, వారి కుటుంబ సభ్యులను చైతన్యం చేసి ఈ మూడు పార్టీలకు తగిన శాస్తి చెబుతామని హెచ్చరించారు. ఒక పల్లెటూరి నుంచి రాష్ట్రంలోనే అతిపెద్ద పారిశ్రామిక నగరంగా ఎదగడానికి విశాఖ ఉక్కు గాజువాక కు తోడ్పడిందని చెప్పారు. వేలాదిమందికి ఉపాధి కల్పిస్తుందని, అటువంటి ఉక్కు పరిశ్రమనే కడపలో నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఉక్కు రక్షణ కోసం, ఉక్కు సాధన కోసం, విద్యార్థి యువజన సంఘాల పోరాటం ఇది ఆరంభం మాత్రమేనన్నారు.

రాజంపేట : బంద్‌లో పాల్గొన్న విద్యార్థి సంఘాల నాయకులు

భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలను ఉధృతం చేస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గోవర్ధన్, చెంగయ్య, గౌరీ శంకర్, హరి చరణ్, ఎఐఎస్ఎఫ్ నాయకులు మహమ్మద్, రాజు, పిడిఎస్‌యు నాయకులు మురళి, సతీష్ పాల్గొన్నారు. **గాలివీడు :** మండలంలో జరిగిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ప్రాథమిక ఉన్నత పాఠశాలు, ప్రయివేట్ పాఠశాలలు ఎస్ఎఫ్ఐ విద్యార్థులు రాకతో పాఠశాలలను మూసివేశారు. విశాఖ ఉక్కుపరిశ్రమను ప్రయివేట్ పరం కాన్వీమని, కడప ఉక్కు ఏర్పాటయ్యేంత వరకు పోరాటాలు చేస్తూనే ఉంటామని విద్యార్థినాయకులు తెలిపారు. **మదనపల్లె :** కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని విశాఖ ఉక్కు ప్రైవేటికరణ ఆపాలని చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కార్తీక్, ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వినయ్, నాయకులు జయబాబు పాల్గొన్నారు.

ప్రజా రక్షణభేరిని జయప్రదం చేయండి : సిపిఎం

రాయచోటి : పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

బిజెపి ప్రభుత్వానికి మద్దతిస్తూ వైసిపి, టిడిపి, జనసేనలు రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక రాజకీయాలు చేస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు అన్నారు. ఈ నెల 15న విజయవాడలో జరగనున్న ప్రజారక్షణ భేరి బహిరంగసభను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో ప్రజారక్షణభేరి ప్రచార పోస్టర్‌ను బుధవారం మండల కేంద్రమైన తహశీల్దార్ కార్యాలయ ఆవరణ లో ఆయన ఆవిష్కరించారు. ఈ సందరర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రజా, దళిత, గిరిజన వ్యతిరేక రాజకీయాలను వైసిపి, టిడిపి, జనసేనలు బలపరుస్తున్నాయన్నారు. వాటిని ప్రజలకు వివరించడమే రాష్ట్ర వ్యాప్తంగా ప్రజారక్షణ యాత్ర సిపిఎం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా 15వ తేదీ విజయవాడలో బహిరంగసభ జరగనున్నదని వివరించారు. దళితులు, గిరిజనుల హక్కులను హరించేలా పార్లమెంటులో చట్టాలు చేస్తున్న బిజెపికి సంపూర?ంగా మద్దతు ఇస్తూ వైసిపి, తెలుగుదేశం పార్టీలు రాష్ట్రంలో మోసపూరిత రాజకీయాలు చేస్తున్నాయని తెలిపారు. పార్లమెంటులో మద్దతిస్తూ రాష్ట్రంలో సాధికార యాత్రలు చేయడమేంటని ప్రశ్నించారు. వైసిపి సామాజిక సాధికార బస్సు యాత్రలో మంత్రుల ఉపన్యాసాలు వింటుంటే హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. ఒకవైపు సామాజిక న్యాయాన్ని సంహరిస్తూ మరోవైపు తామే కాపాడుతున్నామంటూ ఊరేగింపులు, సంబరాలు చేస్తూ సాధికారితను అపహాస్యం చేశారన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎ.రామాంజులు, నరసింహులు మాధవయ్య సిద్దేశ్వర రమేష్ లు పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** ప్రజారక్షణ భేరిని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్వేలి రవికుమార్, పందికాళ్ళ మణి పిలుపునిచ్చారు. స్థానిక ఆర్అండ్‌బి బంగ్లాలో ప్రజారక్షణ భేరి గోడపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభకు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ ఓబిలి పెంచలయ్య, సిపిఎం నాయకులు ఓబయ్య, ప్రసాద్, మురళి, లక్ష్మీదేవి పాల్గొన్నారు. **ఓబులవారిపల్లి :** సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభ గోడపత్రాలు, స్టిక్కర్లు, కరపత్రాలు, విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎం.జయరామయ్య, కె.వెంకట రమణ, కేశవులు, రాఘవులు, నరసింహ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

'భవిష్యత్తుకు గ్యారెంటీ'ని ప్రజలు నమ్మరు : 'గడికోట'

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

చంద్రబాబు భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం అయన మాట్లాడుతూ 2014లో మేనిఫెస్టోలో ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయని చంద్రబాబు 2024లో ఎలా అమలు చేస్తారన్నారు. రాష్ట్రం అభివృద్ధి తలసరి ఆదాయం చంద్రబాబు హయాంలో 17వ స్థానంలో ఉండేదని దాన్ని జగన్మోహన్ రెడ్డి హయాంలో 9వ స్థానంకు తీసుకొచ్చమన్నారు. 2019లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని అన్నారు.చంద్రబాబు హయాంలో కేవలం 34,128 ఉద్యోగాలు కల్పిస్తే జగన్మోహన్‌రెడ్డి హయాంలో రెండున్నర లక్షల ఉద్యోగాలు రేగ్యూలర్ చేసి వాటితో పాటు ఐదు లక్షలకు ఉద్యోగాలు కల్పించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వదన్నారు. రిజర్వే బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలిపిన ప్రకారం రాష్ట్రం 22వ స్థానంలో ఉంటే దాన్ని జగన్మోహన్ రెడ్డి హయాంలో 3వ స్థానంలో ఉందని తెలిపారు. రూ.12వేల కోట్లతో 38059 పాఠశాలలు నాడు-నేడు కింద అభివృద్ధి చేశామని,10వేల పాఠశాలలో డిజిటల్ బోర్డులు,వందలాది ఆసుపత్రులు రూపురేఖలు మార్చారన్నారు. కరోనాను ధైర్యంగా ఏదుర్కొని ప్రజలకు అండగా నిలబడిన రాష్ట్రాల్లో ఏపి మొదటి స్థానంలో నిలబడిందని పేర్కొన్నారు. మా పోరాటం పేదల కోసమే అని ధనవంతుల కోసం కాదని పేర్కొన్నారు. మన ప్రభుత్వం కంటే మెరుగ్గా అభివృద్ధి చేశామని చెప్పే ధైర్యం వుందా అని ప్రశ్నించారు.ప్రజా ప్రతినిధులు, వాలంటీర్ల ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి జగన్ మోహన్ రెడ్డి మన రాష్ట్రానికి ఎందుకు ఆవసరం అనే కార్యక్రమం చేపట్టాం అని చంద్రబాబు మేనిఫెస్టో, వైసిపి మేనిఫెస్టోలతో ప్రజల అభిప్రాయాలు తీసుకుంటామని పేర్కొన్నారు.

మన్నూరులో పవనన్న ప్రజాబాట

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

పట్టణ పరిధిలోని మన్నూరులో జనసేన రాజంపేట అసెంబ్లీ ఇన్‌ఛార్జి మలిశెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో బుధవారం 122వ రోజు పవనన్న ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మలిశెట్టి జనసేన నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి జనసేన మేనిఫెస్టోను, పార్టీ సిద్ధాంతాలు ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు ఓట్లు వేసి జనసేన పార్టీని, అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా దౌర్జన్యాలు, గుండా రాజకీయాలు, దోపిడీలు చేస్తూ వైసిపి పాలన కొనసాగుతుందని తెలిపారు. ఎదురు తిరిగిన వారిపై, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించి వారిని నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన చెందారు. మరోసారి జగన్‌రెడ్డి అధికారంలోకి వస్తే సామాన్య ప్రజలు బతకలేరని వివరించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య, జనసేన నాయకులు భాస్కర్ పంతులు, పోలిశెట్టి శ్రీనివాసులు, కొత్తూరు వీరయ్య ఆచారి, గోపి, నారా కిషోర్, చౌడయ్య, గోవర్ధన్ ఆచారి, వెంకటసుబ్బయ్య, వీర మహిళలు జడ్డ శిరీష, మాధవి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఇఒ శ్రీరామ్ పురుషోత్తం

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి : డిఇఒ

ప్రజాశక్తి-రాయచోటి

పాఠశాల పరిపాలనలో చేపట్టవలసిన కార్యక్రమాలపై ఇచ్చే శిక్షణను ప్రధానోపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరాం పురుషోత్తం అన్నారు. బుధవారం రాయచోటి నందు కొత్తపేటలోని జిల్లా పరిషత్ బాలికొన్నతో పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు నిర్వహించిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు సమర్థవంతంగా విధులు నిర్వహించినప్పుడే పాఠశాల సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందన్నారు. ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకొని సమిష్టి కృషితో పనిచేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. వృత్తిలో రాణించడానికి మారుతున్న కాలానికి అనుగుణంగా తాను మార్పు చెందుతూ పనిచేయాలన్నారు. ప్రధానోపాధ్యాయులు ప్రతి ఒక్కరూ కంప్యూటర్ పరిజ్ఞానంతో పాటు ఆంగ్లభాషపై పట్టు సాధించాలన్నారు. పాఠశాల నిధుల వినియోగంలో పారదర్శకత పాటించాలన్నారు. విద్యార్థుల నోట్స్‌లను ఉపాధ్యాయులు పరిశీలించి సంతకం చేశారా లేదా, సిలబస్ సకాలంలో పూర్తి చేశారా, ఉపాధ్యాయుల లెసన్ ప్లాన్స్, టీచింగ్ డైరీలు వంటి విషయాలపై ప్రధానోపాధ్యాయులు క్రమం తప్పకుండా పరిశీలన చేయాలన్నారు. ప్రతిరోజు సమయపాలన పాటిస్తూ నూరు శాతం ఫేషియల్ అటెండెన్స్ యాప్ నందు హాజరును నమోదు చేయాలన్నారు. విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఏ విద్యార్థి పాఠశాల నుండి డ్రాప్ అవుట్ కాకూడదు అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం చూపే వారిపై చర్యలు తప్పమన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి కోర్సు డైరెక్టర్‌గా ఉప విద్యాశాఖ అధికారి వరలక్ష్మి వ్యవహరించగా సంబేపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, జాంద్రపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరించారు. కార్యక్రమంలో రాయచోటి, సంబేపల్లి, చిన్నమండెం, గాలివీడు, లక్కిరెడ్డిపల్లి, రామాపురం, వీరబల్లి, సుండుపల్లి మండలాల స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు న్యాయ సేవల దినోత్సవం : జడ్జి

ప్రజాశక్తి-కడప

జాతీయ న్యాయ సేవాధికారి సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారంగా దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం నవంబర్ 9వ తేదీన న్యాయ సేవల దినోత్సవం (లీగల్ సర్వీసెస్ డే)' నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీదేవి, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం.ప్రదీప్ కుమార్ తెలిపారు. సుప్రీం కోర్టు 1995లో న్యాయ సేవల దినోత్సవాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. మహిళలు, వికలాంగులు, షెడ్యూల్ తెగలు, పిల్లలు, షెడ్యూల్ కులాలు, మానవ అక్రమ రవాణా బాధితులు, ప్రకృతి వైపరీత్యాల బాధితులైన బలహీన వర్గాలకు దేశవ్యాప్తంగా ఎటువంటి రుసుము లేకుండా న్యాయ సేవలను అందించడం న్యాయ సేవల దినోత్సవం జరుపుకోవడం యొక్క ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు.

సంక్షోభంలో వ్యవసాయం!

- ఖరీఫ్ తరహాలో తప్పని దుర్భిక్షం
- కరువు ప్రకటనలో తీవ్ర అన్యాయం
- సిఎం గారూ జిల్లాపై కన్నెత్తి చూడండి

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలో వ్యవసాయం సంక్షోభంలో పడింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఎటుచూసిన తీవ్ర దుర్భిక్ష పరిస్థితులే తాండవం చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కరువు మండలాల జాబితాలో కడప జిల్లాకు చోటు దక్కకపోవడం విస్మయాన్ని కలిగించింది. అన్నమయ్య జిల్లా అధికార యంత్రాంగం ప్రతిపాదించిన కరువు మండలాలు కుదింపునకు గురికావడం ఆందోళన కలిగించింది. ఒకవైపు కొనసాగుతున్న తీవ్ర వర్షాభావం, మరోవైపు అడుగంటిన భూగర్భజలాలతో వ్యవసాయం గల్లంతు కావడం, పశుగ్రాసం కొరవడిన ఫలితంగా పాడి పరిశ్రమ పడకేసిన నేపథ్యం ఆందోళన కలిగిస్తోంది. ఇటువంటి తీవ్ర దుర్భిక్ష పరిస్థితుల్లో కరువు మండలాల గుర్తింపులో చోటుచేసుకున్న అన్యాయాన్ని సరిదిద్దడంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జిల్లాలో పర్యటిస్తున్న నేపథ్యంలో కథనం

జిల్లాలో వ్యవసాయ రంగం గల్లంతైంది. ఖరీఫ్ తరహా వర్షాభావ పరిస్థితులే రబీ సీజన్‌ను చుట్టుముట్టేశాయి. ఫలితంగా రబీ సీజన్ సాగు విస్తీర్ణమైన 3.72 లక్షల ఎకరాల్లో 90 శాతం విత్తనం పడని విచిత్ర పరిస్థితి నెలకొంది. ప్రతిఏటా వ్యవసాయానికి ఖరీఫ్, రబీ సీజన్‌లే ఆధారం. రబీ సీజన్‌లో ఆశించిన వర్షపాతం నమోదు కావడం తెలిసిందే. ఇందులోభాగంగా అత్యధిక విస్తీర్ణంలో పంటలు సాగు కావడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో గల్లంతైంది. మిగిలిన రబీ సీజన్‌పైనే రైతుల ఆశలు. ఇటువంటి గుండెకాయలాంటి రబీ సీజన్ సైతం ఖరీఫ్ తరహా తీవ్ర దుర్భిక్ష పరిస్థితుల చుట్టుముట్టిన నేపథ్యం ఆందోళన కలిగిస్తోంది.

ప్రభుత్వానికి కనిపించని కరువు!

జిల్లాను దుర్భిక్షం చుట్టిముట్టింది. 2023-24 ఖరీఫ్, రబీ సీజన్‌లు దుర్భిక్షం బారిన పడినప్పటికీ పాలకులకు కనిపించడం లేదు. జిల్లా రబీ విస్తీర్ణం 3.72 లక్షల ఎకరాల్లో 48 వేల ఎకరాల్లో నే విత్తనం పడింది. ఈలెక్కన 13.4 శాతం విస్తీర్ణంలో మాత్ర మే విత్తనం పడినట్లు తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వ కరువు గుర్తింపు పారామీటర్ల ప్రకారం విత్తనం పడిన తర్వాత ఎండిపోవడం, తాగు నీటి సరఫరా లేకపోవడం వంటి పారామీటర్లు ఉన్న నేప థ్యంలో విత్తనమే

వర్షాభావంతో ఎండిపోయిన వేరుశనగ పంట

భూమిలో పడని పరిస్థితుల్లో కరువు నిర్ధారణ పారా మీటర్ల ఆధారంగా కరువు పరిస్థితుల్ని ఎలా లెక్కిస్తారో తెలియడం లేదు. జిల్లాలో వ్యవసాయం గల్లంతైన నేపథ్యంలో ప్రధాన జీవనా ధారం ప్రశ్నార్థకంగా మారింది. ఫలితంగా పశు గ్రాసం కొరవడిన పాడి పరిశ్రమ తీవ్ర ఆటుపోట్లను ఎదుర్కొంటోంది. వ్యవసాయంతో పాటు అనుబంధ రంగమైన పాడి పరిశ్రమ ప్రశ్నార్థకంగా మారడంతో ప్రజానీకంపై పెనుప్రభావం పడింది.

కరువు ప్రకటనలో జిల్లాకు చోటేదీ

రాష్ట్రంలో 103 మండలాలు కరువు బారిన పడినట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈనేపథ్యంలో కడప జిల్లాలో 17 మండలాలు, అన్న మయ్య జిల్లాలో 23 మండలాలు కరువు బారిన పడ్డాయని జిల్లా అధికార యంత్రాంగం ప్రతిపాదనలు అందజేయడం తెలిసిందే. జిల్లా ప్రతిపాదనల ఆధారంగా రాష్ట్రప్రభుత్వం కడప జిల్లాకు తీవ్ర అన్యాం చేసింది. అన్నమయ్య జిల్లాకు 18 మండలాలకు పరిమితం చేసింది. ఇటువంటి తీవ్ర కరువు పరిస్థితుల నేపథ్యంలో భూగర్భ జలాలు ఏడు మీటర్లకుపైగా పడిపోతుండడం విస్మయాన్ని కలిగిస్తోంది. ఒకవైపు వ్యవసాయరంగం, పాడి పరిశ్రమ రంగంపై పెను ప్ర భావం పడిన నేపథ్యంలో ప్రజానీకం జీవన ప్రమాణాలు దారుణంగా పడిపోతుండడం ఆందోళన కలిగిస్తోంది. ఫలితంగా ప్రజా రోగ్యంపై పెనుప్రభావం చూపిస్తోంది. ఇటువంటి దారుణ దుర్భిక్ష పరిస్థితులు కనిపిస్తున్నప్పటికీ పాలకులకు పట్టకపోవడం విస్మయాన్ని కలిగిస్తోంది. జిల్లాలో ఇటువంటి తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్న నేపథ్యంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పవచ్చు.

సిఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

హెలిప్యాడ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ గిరీష, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గురువారం రాయచోటి పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు కలెక్టర్ గిరీష, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, అధికారులతో కలిసి ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను క్షేత్రస్థాయిలో వారు విస్తృతంగా పర్యటించి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. సుద్దలవాండ్లపల్లి రోడ్డులో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్, అభి కన్వెన్షన్ సెంటర్, రాజధాని ఫంక్షన్ హాల్ తదితర ప్రాంతాలలో చేస్తున్న భద్రత ఏర్పాట్లను వారు పరిశీలించారు. హెలిప్యాడ్ వద్ద భద్రతను కట్టుదిట్టం చేయాలని, హెలిప్యాడ్ నుండి సిఎం వెళ్లే రహదారి పొడవున బారికేడింగ్ ఏర్పాట్లను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలన్నారు. సచివాలయం సిబ్బందిని నియమించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అభి కన్వెన్షన్ సెంటర్, రాజధాని ఫంక్షన్ హాల్‌లో పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. హెలిప్యాడు ఏర్పాటు, బ్యారికేడింగ్, అగ్నిమాపక వాహనం ఏర్పాటు, వాహనాల పార్కింగ్, ప్రోటోకాల్, తాగునీటి సౌకర్య కల్పన తదితరాల అంశాలలో తీసుకోవాల్సిన చర్యలు, చేయాల్సిన ఏర్పాట్లపై తగు సూచనలు జారీ చేశారు. ఎక్కడ కూడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లు పూర్తి చేసి విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, ఆర్డీవో రంగస్వామి, తహశీల్దార్ హేమంత కుమార్, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సిఎం పర్యటన ఇలా...

రాయచోటి టౌన్: సిఎం జగన్ రెండు రోజులు అన్నమయ్య, కడప జిల్లాల్లో పర్యటిస్తారని కలెక్టర్ గిరీష పేర్కొన్నారు. గురువారం విజయవాడ నుంచి ప్రత్యేక విమానంలో కడప విమానాశ్రయానికి 10.30 గంటలకు చేరుకుంటారు. అక్కడి నుంచి రాయచోటికి హెలికాప్టర్‌లో 11:50 గంటలకు చేరుకుంటారు. రాష్ట్ర శాసనమండలి చైర్‌పర్సన్ జకియా ఖానం కుమారుడి వివాహానికి హాజరవుతున్నారు. అనంతరం దారిలో ఉన్న రాజధాని ఫంక్షన్ హాల్ లో మాజీ ఎంపిపి జిఎండి రఫీ కుటుంబంలోని వివాహ వేడుకల్లో పాల్గొని రోడ్డు మార్గాన హెలిప్యాడ్ వద్దకు చేరుకొని మధ్యాహ్నం ఒంటి గంటకు పులివెందులకు బయలుదేరి వెళతారు.


బాధితులకు పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే చింతల

అడవితల్లి ముంపు బాధితులకు పట్టాలు

ప్రజాశక్తి-పీలేరు

అడవిపల్లి ముంపు బాధితులను గత ప్రభుత్వాలు విస్మరిస్తే, జగనన్న ప్రభుత్వం ఆదరించి, ఆలంబనగా నిలిచి, పట్టాలు ఇచ్చిందని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. పీలేరు నియోజకవర్గం, కెవి.పల్లి మండలం, అడవిపల్లి ప్రాజెక్టు ముంపు బాధితులకు బుధవారం పీలేరు పంచాయతీ కార్యాలయంలో పట్టాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 119 మంది ముంపు బాధితులకు పీలేరు మండలం, ముడుపుల వేముల పంచాయితీ పరిధిలో ఒక్కొక్కరికి 5 సెంట్లు చొప్పున స్థలాలు కేటాయిస్తూ పట్టాలను పంపిణీ చేశారు. సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ అడవిపల్లి ప్రాజెక్టు నిర్మాణంలో 119 కుటుంబాలు సర్వస్వం కోల్పోయారన్నారు. గత ప్రభుత్వాలు వీరిని విస్మరించినా జగనన్న ప్రభుత్వం వారి సమస్యలు గుర్తించి, ఒక్కొక్కరికి ఐదు సెంట్లు చొప్పున ఇంటి స్థలాలు కేటాయించిందని అన్నారు. ఈ అందించారుపట్టాల మంజూరులో సహకరించిన తహశీల్దారు ధనుంజయులు, రెవెన్యూ యంత్రాంగాన్ని అభినందించారు. కార్యక్రమంలో పీలేరు సర్పంచ్ షేక్ జీనత్ షఫీ, రాష్ట్ర ఎపిఎండిసి డైరెక్టర్ హరీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జివి శ్రీనాథ్ రెడ్డి, వైస్ ఎంపిపి ఎన్వీ చలపతి, సింగిల్ విండో ప్రెసిడెంట్ నారే వెంకటరమణారెడ్డి, ఎంపిటిసి కంభం నరసింహారెడ్డి, మహిళా నాయకురాలు మహిత, ఎఎంసి డైరెక్టర్ కాలనీ చిన్నా, పర్యాటకశాఖ బోర్డు డైరెక్టర్ షేక్ షాకీర్ పాల్గొన్నారు.

ఘనంగా 'పప్పూరు రామాచార్యులు' జయంతి

ప్రజాశక్తి-కడప అర్బన్

వైవీయూ ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో బుధవారం ప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధుడు పప్పూరు రామాచార్యులు 128వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వైవీయూ పాలకమండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమం, గ్రంథాలయోద్యమంతోపాటు పత్రికారంగంలోను విశేషకృషి చేసిన ప్రతిభాశాలి పప్పూరు రామాచార్యులన్నారు. 'పినాకిని', 'శ్రీసాధన' వంటి పత్రికలను నడిపి స్వాతంత్రోద్యమాన్ని మరింత పరిపుష్టం చేసిన పప్పూరు రామాచార్యులు పత్రికారంగంలో మేటన్నారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డాక్టర్ చింతకుంట శివారెడ్డి, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం గ్రంథపాలకులు జి.హరిభూషణ్‌రావు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ యువరాజ్

బాస్కెట్‌బాల్‌లో 'మిట్స్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-మదనపల్లె

అంగళ్లులోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో సిఎస్‌టి చివరి సంవత్సరం చదువుతున్న టి.ఎ.భరద్వాజ్, మూడవ సంవత్సరం చదువుతున్న ఎ.లక్ష్మి తనూజ అనంతపురం జెఎన్‌టియు ఇంటర్ యూనివర్సిటీ టీంకు తిరుపతి విద్యానికేతన్ కళాశాలలో నిర్వహించిన బాస్కెట్ బాల్ సెలెక్షన్స్‌లో ప్రతిభ కనపరిచారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. కేరళ యూనివర్సిటీ కొట్టాయంలో పురుషుల పోటీలు, బెంగళూరులోని జైన్ యూనివర్సిటీలో మహిళల ఇంటర్ యూనివర్సిటీ పోటీలలో ఈ విద్యార్థులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ నాదేళ్ల విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ దామోదరన్, అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలియజేసారు.

బిజెపి, వైసిపి పాలనలో మహిళలకు రక్షణ కరువు

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షులు తాంతియా కుమారి

ప్రజాశక్తి-కడప

కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి పాలనలో మహిళలకు, దళితులకు, బడుగు బలహీన వర్గాలకు రక్షణ కరువైందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షులు తాంతియా కుమారి అన్నారు. బుధవారం కడపకు వచ్చిన ఆమె డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిజెపి, వైసిపి పాలనలో మహిళలపై, దళితులు బడుగు బలహీన వర్గాలపై అత్యాచారాలు పెరిగిపోయాయని తెలిపారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే మహిళలకు, దళితులకు, బడుగు బలహీన వర్గాలకు, ప్రజలందరికీ మేలు, న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వాల పాలనలో జరుగుతున్న అన్యాయంపై రాహుల్ గాంధీ నేతృత్వంలో మరో స్వాతంత్ర సంగ్రామ పోరాటం సాగిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ పునాదులపైనే జగన్ పరిపాలన సాగుతుందన్నారు. దేశాన్ని మోడీ ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందన్నారు. సమావేశంలో డిసిసి అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షులు శ్యామలమ్మ, మాజీ సేవాదళ్ చైర్మన్ షేక్ గౌసియా, నగర అధ్యక్షులు లావణ్య, నాగరాణి, మల్లికా బేగం, లోకేశ్వరి, గౌరీదేవి, రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, చంద్రశేఖర్‌రెడ్డి, మహిళా నాయకులు పాల్గొన్నారు.

లబ్దిదారులతో మాట్లాడుతున్న తహశీల్దార్

పట్టాలిచ్చిన చోటే ఇళ్ల స్థలాలు

ప్రజాశక్తి-గాలివీడు

ఇంటి పట్టాలు ఇచ్చిన లబ్దిదారులకు ఆ స్థలంలోనే ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని తహశీల్దార్ దైవాదీనం పేర్కొన్నారు. బుధవారం ఆ లబ్దిదారులకు కేటాయించిన స్థలాన్ని తహశీల్దార్ రెవెన్యూ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని గోరాన్‌చెరువు పంచాయతీ సచివాలయం వెనుక వైపు సర్వేనెంబర్ 1902లో 27 మందికి ఒక్కొక్కరికి మూడు సెంట్లు చొప్పున పట్టాలు ఇచ్చారని తెలిపారు. వారికి స్థలం చూపించకపోవడంతో ఇళ్లు నిర్మించు కోలేకపోయారని అన్నారు. ఒక్కొక్కరికి ఒకటిన్నర సెంటు చొప్పున 32 ప్లాట్లను సిద్ధం చేస్తామని, సకాలంలో లబ్దిదారులు ఇల్లు నిర్మించుకోవచ్చని చెప్పారు. కార్యక్రమంలో వీఆర్ఓ రవీంద్రనాథ్‌రెడ్డి, సర్వేయర్ దీప్తి, మాజీ ఎంపిటిసి చిన్నారెడ్డి, వెంకటాద్రి బ్రహ్మానందరెడ్డి, పలువురు లబ్దిదారులు పాల్గొన్నారు.

19న స్పటిక శివలింగ విగ్రహ ప్రతిష్టాపన

- బండెన్నస్వామి ఆలయ పీఠాధిపతి లక్ష్మీపతిస్వామి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ఈనె 19న మండల పరిధిలోని బీరంగి గ్రామం, గుగూడికొండలో వెలసిన శ్రీబండెన్న స్వామి ఆలయంలో స్పటిక శివలింగ ప్రతిష్టాపన మహోత్సవం, 221 విగ్రహాల ప్రతిష్టాపన, ధ్యాన మందిరం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ పీఠాధిపతి, ధర్మకర్త పగడాల లక్ష్మీపతిస్వామి పేర్కొన్నారు. ఎక్కడాలేని విధంగా 221 విగ్రహాల ఏర్పాటు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమానికి తంబళ్లపల్లె నియోజకవర్గం నుంచి ప్రజలు, భక్తులు పెద్దఎత్తున తరలి రావాలన్నారు. ఆదేరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

'విజ్ఞాన మేళా'ను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-రామాపురం

కలామ్స్ విజన్-2023 విజ్ఞానమేళాను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పీడీ వినయ్‌కుమార్ పేర్కొన్నారు. ఈనెల 28 , 29వ తేదీలో రాయచోటిలోని ఇంటర్నేషనల్ మెరిటేజ్ స్కూల్‌లో ఈ కార్యక్రమంలో జరుగు తుందని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు తమ పేర్లు నమోదుకోసం 62814 53550 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు అర్హులని తెలిపారు. మండలంలోని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ అప్రోజ్‌బేగంను కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు విజయలక్ష్మి, మునిరా, నరేష్ పాల్గొన్నారు.

రేపు 'ఉపాధి' ఓపెన్ ఫోరమ్

ప్రజాశక్తి-గాలివీడు

ఏప్రిల్ 1,2022 నుంచి మార్చి 31,2023 వరకు జరిగిన ఉపాధి పనులపై ఈరోజు పది గంటలకు ఒపెన్‌ఫోరమ్‌ను స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ శేఖర్‌నాయక్ పేర్కొన్నారు. ఆరు గురు డీఆర్‌పీలు, ఎస్‌ఆర్‌పీలు ఆయా గ్రామాల్లో ఉపాధి పనులపై గ్రామసభ నిర్వహిస్తున్నారని తెలిపారు. గురువారం పని పూర్తి చేసుకొని పదిన ఒపెన్ ఫోరంలో తెలుపనున్నట్లు పేర్కొన్నారు.

మైదానంలో కొలతలు తీసుకుంటున్న సిబ్బంది

క్రీడా మైదానానికి మరమ్మతులు

ప్రజాశక్తి-నందలూరు

ఉమ్మడి జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి సూచనతో నంద లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మరమ్మతులకు బుధవారం శ్రీకారం చుట్టారు. గ్రౌండ్ మరమ్మతుల సమస్య ఎంతో కాలంగా కలగా నిలిచి పోవడంతో స్వర్గాంధ్ర మదర్ ల్యాండ్ స్పోర్ట్ గ్రూప్ వ్యవస్థాపకులు వేపగుంట సారాజ్ మైదానం స్థితిగతులను జడ్‌పి ఛైర్మన్ దృష్టికి తీసుకుపోయారు. నూతన స్టేజ్ భవనం, ట్రీలు, పురుషులకు డ్రెస్సింగ్ రూములు నిర్మాణం, ఇతర మరమ్మతుల కొరకు విన్నవం చేశారు. వెంటనే అమర్నాథ్ రెడ్డి స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయగా కడప అసిస్టెంట్ ఇంజనీర్ ప్రశాంత్, సిబ్బంది మైదానంలో క్రికెట్ పిచ్, ప్రహరీ, స్టేజ్, డ్రెస్సింగ్ గదుల కొలతలు తీసుకున్నారు. కార్యక్రమంలో పిల్లి మారుతి, మల్లికార్జునరెడ్డి, ఉపసర్పంచ్ అబ్బు, సీనియర్ క్రికెట్ ప్లేయర్ గ్రీష్మంతీరెడ్డి, ఆనాల మధు, హ్యూమన్ రైట్స్ ఛైర్మన్ డాక్టర్ వి.దేవేంద్రకుమార్‌రాజా పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు సాలేహా పర్వీన్

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని ఏపి మోడల్ స్కూల్‌లో తొమ్మిదవ తరగతి చదువుతున్న సాలేహ పర్వీన్ అనే విద్యార్థిని బుధవారం కడప వైఎస్ఆర్ డిఎస్ఏ స్టేడియంలో జరిగిన ఎస్‌జిఎఫ్ అండర్-17 బాలికల చెస్ పోటీల్లో పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పీడీ నేలకంఠరావు, ప్రిన్సిపల్ లీలా శ్రీహరి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించి మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. అంచలంచెలుగా ఎదిగి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పీడీ తెలిపారు.

సాలేహా పర్వీన్‌తో పాఠశాల పీడీ నీలకంఠరావు

సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం :'గడికోట'

బస్‌షెల్టర్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

ప్రజాశక్తి-రామాపురం

ప్రయాణీకులకు సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన రామాపురంలో రూ.18 లక్షల ఎంపీ మిథున్‌రెడ్డి నిధులతో ఆర్‌టిసి బస్‌షెల్టర్ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రమైన రామాపురంలో ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ప్రయాణీకులు, ప్రజల కోరిక మేరకు బస్‌షెల్టర్‌ను నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. బస్‌షెల్టర్‌లో ప్రయాణీకులు సౌకర్యవంతంగా టాయిలెట్లును కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నిర్మాణ పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి గడికోట జనార్ధన్‌రెడ్డి, జడ్‌పిటిసి మాసన వెంకట రమణ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కడ్డపువిశ్వనాథరెడ్డి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, సింగిల్‌విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి, ఆదినారాయణరెడ్డి, సర్పంచ్‌లు నాగ భూషన్‌రెడ్డి, పలవలి వెంకటరెడ్డి, యువజన విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరం వెంకటసుబ్బారెడ్డి, సత్యయాదవ్ పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి : ఎంపిపి

ప్రజాశక్తి-వీరబల్లి

బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ఎంపిపి రాజేంద్రనాథ్‌రెడ్డి, ఎంపిడిఒ మల్లీశ్వరి, డాక్టర్ వినయ్ బాబులు తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశపు భవనంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలపై ప్రతి గ్రామంలో అవ గాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వివాహం కుదు ర్చునే సమ యంలో వారి ఇంటి దగ్గరికి వెళ్లి జనన ధ్రువీకరణ పత్రం తీసు కొని వివా హానికి సరిపడు వయసు ఉందో లేదో చూడాలన్నారు. ప్రభుత్వ కార్యాల యాల వద్ద, పాఠశాలల వద్ద బాల్య వివాహాల సంబంధిం చిన పోస్టర్లను అంటించాలన్నారు. ఏ గ్రామంలో అయినా బాల్య వివాహాలు జరుగుతు న్నాయని ఫిర్యాదు వస్తే వెంటనే స్పందించాలన్నారు. విఆర్ఒ, సర్పంచి, అంగన్వాడీ కార్యకర్తలు, వాలంటీర్లు, మండల స్థాయి అధికా రులకు సమా చారం తెలియజేసి అందరం సమిష్టిగా కృషి చేస్తే బాల్య వివా హాలను అరి కట్టవచ్చని తెలిపారు. అంగన్వావాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని అందరికీ అందజేయాలన్నారు. పౌష్టికాహారాన్ని తల్లి, పిల్లలు తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, కస్తూరిబా పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాల విద్యా ర్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలన్నారు. సమాజంలో బాల్య వివాహం దురాచారమని, దీని వల్ల పిల్లలు ఉజ్వల భవిష్యత్తును కోల్పోతు న్నారన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్న వయసులోనే వివాహం చేయడాన్ని మానుకోవాలన్నారు. బాల్య వివాహం చేయడం వల్ల కలిగే అనర్థాల గురించి తెలుసుకో వాలన్నారు. సర్పంచులు మాట్లాడుతూ 18 సంవత్సరాల వయసు నిండక ముందు పెళ్లిలు చేయడంతో సంసార జీవితాన్ని మోయలేక ఎన్నో అనర్థాలకు దారి తీస్తుందన్నారు. బాలికలకు బలవంతంగా వివాహాలు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపిపి రాజేంద్రనాథ్ రెడ్డి, ఎంపిడిఒ మల్లీశ్వరి, డాక్టర్ వినయ్‌బాబు, సర్పంచ్‌లు నేతి ఆంజనేయులు, గోపినాథ్‌రెడ్డి, సర్పంచ్ నాగులమ్మ తనయుడు రవి, ఓదివీడు సర్పంచ్ శంకరమ్మ తన యుడు శివ, ఎపిఎం ఖాదరవల్లి, పెద్దివీడు ఎంపిటిసి భర్త ఆంజ నేయులు, వీరబల్లి ఎంపిటిసి, అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి రాజేందర్ రెడ్డి

రైల్వేకోడూరు : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఎసిడిపిఒ టి.సరళ దేవి పేర్కొన్నారు. మండలం లోని ఎస్‌సి బాలికల హాస్టల్‌లో బాల్యవివాహాల నిరోధక చట్టం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2006 బాల్యవివాహాల నిరోధక చట్టం గురించి, బాల్య వివాహాలు చేస్తే జరిగే అనర్ధాలు గురించి వివరించారు. అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహ జరిపించాలన్నారు. ఒకవేళ ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసినట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1098,181,112,100 నెంబర్లు నెంబర్లకు ఫోన్ చేయవలసిందిగా కోరారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ జ్యోత్స్న, సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విష జ్వరాలపై అప్రమత్తంగా వ్యవహరించండి

- జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్

బండ్లపై గ్రామంలో ప్రజలకు సూచనలు ఇస్తున్న మలేరియా అధికారి

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

విష జ్వరాలపై వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ అన్నారు. బుధవారం నిమ్మనపల్లి మండలంలో సబ్‌యూనిట్ అధికారి ఖలీల్, సూపర్వైజర్ దేవేంద్రలతో కలసి పర్యటించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ బాబును ఫీవర్ సర్వే, పరిసరాల పరిశుభ్రత, లార్వా నియంత్రణ, ఫ్రైడే డ్రైడే కార్యక్రమాల నిర్వహణ పై ఆరా తీశారు. అనంతరం బండ్లపై గ్రామంలో వైద్యాధికారి ఆధ్వర్యంలో దోమల నివారణ, లార్వా నివారణ కోసం జరుగుతున్న అబేట్ పిచికారి కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమలు ప్రబలకుండా, మలేరియా, టైఫాయిడ్, వైరల్ వంటి జ్వరాలు బారిన పడకుండా ప్రజలు, వైద్య ఆరోగ్య సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్న నేపథ్యంలో ఇంటి చుట్టు ప్రక్కల పరిసరాలలో నీటిని ఒకే చోట ఎక్కువ రోజులు నిల్వ ఉంచరాదని, నీటి తొట్టెలు, బిందెలు, ఇతర పాత్రల పై మూత వేయాలని, నిరుపయోగంగా ఉన్నటైర్లు, వ్యర్థ పదార్థాలను తొలగించాలని పేర్కొన్నారు. జ్వర లక్షణాలు కలిగిన వారు తక్షణం ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి రక్త పరీక్షలు చేయించుకొని, తగు చికిత్సలు పొందాలని సూచించారు. జ్వరాలను నియంత్రించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది క్రమం తప్పకుండా ఫీవర్ సర్వేలను నిర్వహిస్తూ లక్షణాలు కలిగిన వారికి వైద్య పరీక్షలు చేసి, చికిత్సలు అందించాలన్నారు. కార్యక్రమంలో సబ్‌యూనిట్ అధికారి ఖలీల్, సూపర్వైజర్ దేవేంద్ర, ఎఎన్‌ఎంలు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

తంబళ్లపల్లె అభివృద్ధి జిల్లాకే ఆదర్శం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-ములకలచెరువు

తంబళ్లపల్లి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి జిల్లాకే ఆదర్శం అని ఎమ్మెల్యే ద్వారకానాథ్‌రెడ్డి పేర్కొన్నారు. గత నాలుగున్నర సంవత్సరాలలో అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిన తంబళ్లపల్లె నియోజ కవర్గం అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మండలంలోని వైసిపి నాయకులు, ప్రజా ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో అణగారిన వర్గాలతో పాటు బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ వర్గాలకు పెద్దపీట వేసి మంత్రివర్గంలో స్థానం కల్పించి వారి అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసినట్లు చెప్పారు. ముఖ్యంగా మహిళలకు ఆర్థికంగా సామాజికంగా వారి అభివృద్ధి కోసం రాయితీలు కల్పించి మహిళా పక్షపాతిగా మారినట్లు చెప్పారు. నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు అణగారిన వర్గాల కోసం చేసిన అభివృద్ధి అదేవిధంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిధున్‌రెడ్డి చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని సూచించారు. ములకలచెరువులో 10న జరిగే బస్సుయాత్ర విజయవంతం చేయడానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు మాధవ రెడ్డి, జడ్‌పిటిసి మోహన్‌రెడ్డి, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, సింగిల్ అధ్యక్షుడు గౌరీ శంకర్ రెడ్డి, మాజీ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, సర్పంచులు రాంబాబు, జయచంద్రకుమార్, రామనాథ్, రవి శేఖర్‌రెడ్డి, రెడ్డప్ప పాల్గొన్నారు.

వైసిపి నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ ఆపాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-కడప అర్బన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించాల్సిన బాధ్యత నుంచి తప్పుకుంటూ మరో వైపు ఉన్న ప్రభుత్వ రంగ పరిశ్రమలన్నింటినీ ప్రయివేటీకరణకు సిద్ధపడటం అన్యాయమని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజా, జిల్లా అధ్యక్షులు మాధవన విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి పి.మహేష్ బాబు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో జరిగిన బంద్‌కు యుటిఎఫ్ సంపూర్ణ మద్దతు తెలిపిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మిస్తామన్నారు.

వడ్డెరల సమస్యలు సిఎం దృష్టికి : 'చింతల'

ప్రజాశక్తి-పీలేరు

న్యాయపరమైన వడ్డెరల కోరికలు, సమస్యలు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. బుధవారం పీలేరు వేర్ హౌస్ గోడౌన్ ప్రాంగణంలో వడ్డెర్ల చైతన్య సభ వేర్ హౌస్ గోడౌన్ కార్పొరేషన్ డైరెక్టర్ పూజారి నాగరాజమ్మ, పీలేరు ఎఎంసి చైర్మన్ చంద్రగిరి ఎల్లయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా వడ్డెర కుల సంఘం నాయకుల తోపాటు ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జివి.శ్రీనాథ్‌రెడ్డి, ఎపిఎండిసి డైరెక్టర్ హరీష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్డెర కుల నాయకులు తమను ఎస్‌టి జాబితాలో చేర్చాలని, ప్రతి సంవత్సరం వడ్డెర కుల కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం అందించాలన్నారు. రాజకీ యంగా అవకాశాలు కల్పించాలని, ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలుమంజూరు చేయాలని, రోగ్య, ప్రమాదం బీమా అందించాలని తెలిపారు. వీటిపై ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి స్పందిస్తూ ప్రతి అంశాన్ని రానున్న అసెంబ్లీ సమావేశంలో కేబినెట్ దృష్టికి తీసుకెళ్ళి న్యాయం చేస్తామని హామీనిచ్చారు. తక్షణం వడ్డెర కమ్యూ నిటీ సమావేశ భవనానికి స్థలం మంజూరు చేస్తూ నిర్మాణానికి ఎంపీ మిథున్ రెడ్డి పది లక్షలు ఆర్థిక సాయం ప్రకటించినట్లు తెలిపారు. కార్యక్ర మంలో వడ్డెరల కుల సంఘం నాయకులు, కుటుంబ సభ్యులు హాజరవడంతో చైతన్యసభ విజయవంతమైందని నిర్వాహకులు తెలిపారు.


వడ్డెరల చైతన్య సభకు హాజరైన ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

నాయకులను సన్మానించిన కార్యకర్తలు

టిడిపి గెలుపే లక్ష్యం :'చమర్తి'

ప్రజాశక్తి-పెనగలూరు

ఐకమత్యంతో టిడిపి గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని రాజంపేట పార్లమెంటు టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్‌రాజు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రం పెనగలూరులో నూతన టిడిపి కార్యాలయాన్ని రైల్వేకోడూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి కస్తూరి విశ్వనాథనాయుడు, జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతం శెట్టినాగేంద్ర, మండల టిడిపి అధ్యక్షుడు ఏంజెర్ల నారాయణరెడ్డిలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో రాష్ట్రంలో, నియోజకవర్గంలో టిడిపి, జనసేన జెండా ఎగురవేసేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. వైసిపి అరాచక, అసమర్థ పాలనను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. నిరాధారమైన ఆరోపణలతో చంద్రబాబు పై వేసిన కేసులు నిలబడవని అన్నారు. వైసిపి నాయ కులు చేస్తున్న అరాచకాలను ప్రజల దృష్టికి తీసుకపోవాలని సూచించారు. టిడిపి, జనసేన కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి అధికారాన్ని చేజిక్కించుకొని, ప్రజలకు సంక్షేమ పాలనను అందిద్దామని కోరారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకుడు షామీర్‌బాషా, నీరుగుట్టు యానాదయ్య, క్లస్టర్ ఇన్‌ఛార్జి, తెలుగుయువత కార్యదర్శి రవికుమార్, తాటిబోయిన ధనయ్య, కొల్ల మురళి, మండల కార్యదర్శికొత్తపల్లి కళాచంద్ర, జనసేనపార్టీ హరి పాల్గొన్నారు.

గుండెపోటుతో వైసిపి నాయకుడు మృతి

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

మండల పరిధిలోని గోపిదిన్నె దళితవాడకు చెందిన ఎంపిటిసి జయమ్మ భర్త జి.రెడ్డెప్ప(47) గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసు కున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, బెంగళూరు రియల్టర్ మల్లికార్జునరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు నాయకులు మృతదేహాన్ని సందర్శించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు.

భారీ వర్షానికి నేలకొరిగిన వృక్షం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండలంలోని ఆలేటిపల్లెలో ఉరుములు మెరుపులతో ఈదురుగాలులతో వడగండ్ల వాన పడింది.అలేటిపల్లె సమీపంలోని భారీ వృక్షం నేలకూలింది. ఈ వృక్షం కిందకు ఒరిగినప్పుడు అక్కడ ప్రజలు ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పిందని స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడ డంతో పాటు ఈశాన్య రుతు పవనాలు బలంగా ఉండడంతో మండలంలో వర్షాలు కురుస్తున్నాయన్నారు. ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఉరుములు, మెరుపులు ఉండే సమయంలో ప్రజలు చెట్ల కింద ఉండరాదని, అప్ర మత్తంగా వ్యవహరించాలని సూచించారు.


నేలకూలిన చెట్టు

బాధ్యతలు స్వీకరించిన ఎపిడి మధుబాబు

ప్రజాశక్తి-ములకలచెరువు

తంబళ్లపల్లె ఎపిడిగా మధుబాబు బుధవారం బాధ్యతలు చేపట్టారు. తంబళ్లపల్లె ఏపిడిగా పనిచేస్తున్న నందకుమార్‌రెడ్డి బదిలీపై కలికిరికి వెళ్లారు. కలికిరి ఎపిడిగా పనిచేస్తున్న మధుబాబు బదిలీపై వచ్చే బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె క్లస్టర్ పరిధిలో ఉపాధి కూలీలకు పని కల్పించడంతోపాటు ప్రతి ఒక్కరికీ బిల్లులు అందే విధంగా సకాలంలో చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి కూలికి పని కల్పించే విధంగా తమ సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు ఇస్తానని పేర్కొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకున్న చొప్పా యల్లారెడ్డి

'అన్నమాచార్య'లో బాల్ బ్యాడ్మింటన్ ఎంపికలు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

స్థానిక బోయనపల్లిలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో జెఎన్ టియు అంతర విశ్వవిద్యాలయ బాల్ బ్యాడ్మింటన్ ఎంపికలు బుధవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బి.జోజిరెడ్డి, సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్, జెఎన్‌టియు అనంతపురం, పిసిఎన్ మారుతీ, బాల్ బ్యాడ్మింటన్ సెలక్షన్ కమిటీ, డి.గోపినాథ్, స్టేట్ రెఫరీ కె.మహేష్, సీనియర్ నేషనల్ ప్లేయర్ ఎస్.సద్దామ్ హుస్సేన్, సీనియర్ నేషనల్ ప్లేయర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి మాట్లాడుతూ జేఎన్‌టియు అంతర విశ్వవిద్యాలయాల బాల్ బ్యాడ్మింటన్ క్రీడలు తమ కళాశాలలో జరిపినందుకు కృతజ్ఞతలు తెఇపారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో కూడా రాణించాలని, క్రీడలతో మంచి భవిష్యత్తు ఉందని విద్యార్థులకు తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎంవి.నారాయణ మాట్లాడుతూ బాల్ బ్యాడ్మింటన్ క్రీడలలో అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల తరపున గతంలో ముగ్గురు విద్యార్థులు రాణించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న బాల్ బ్యాడ్మింటన్ ఎంపికలలో పాల్గొన్న ప్రతి విద్యార్థి మంచి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపిక కావాలని విద్యార్థులకు సూచించారు.

నారా లోకేష్‌ను కలిసిన 'బత్యాల'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబును ఉండవల్లిలో ఆయన నివాసంలో బుధవారం టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్రాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు విషయాలపై లోకేష్ తో చర్చించారు. రాష్ట్రంలో జరిగిన ఓటర్ వెరిఫికేషన్ పై లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రాజంపేట నియో జకవర్గంలో ఓటర్ వెరిఫికేషన్ చేశారని, మన భూతే మన భవిష్యత్ ప్రత్యేక కార్యక్రమం కూడా చాలా ఆదర్శనీయమైందని బత్యాలను అభినందించారు. మాజీ సీఎం చంద్రబాబు రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మహానాడు సందర్భంగా విడుదల చేసిన బాబు షూరిటి-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గం కొంత వెనకబడి ఉందని, బూత్ కన్వీనర్ల ద్వారా ప్రతి ఇంటికి తిరిగి రిజిస్ట్రేషన్ చేసి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించినట్లు బత్యాల తెలిపారు.పార్టీ బలోపేతం చేసి వచ్చే ఎన్నికల్లో విజయానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సోమలరాజు చంద్ర శేఖర్‌రాజు,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, పార్ల మెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొండా శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నేత, మాజీ సర్పంచ్ కొల్లి రవినాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షులు రాయ వెంకటరమణ, గ్రామకమిటీ అధ్యక్షులు అబ్బూరి వెంకటేశ్వర్లు, నాగార్జున పాల్గొన్నారు.

నారా లోకేష్‌తో బత్యాల చెంగల్రాయుడు

మహారాజశ్రీ రాజంపేట జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S : 138/2023

1.తాళ్లూరి లక్ష్మీ ప్రసన్న భర్త రవి
2.తాళ్లూరి చైతన్య తండ్రి రవి
3.తాళ్లూరి యశ్వంత్ తండ్రి రవి
2, 3 వాదులు మైనర్లు రిప్రజెంటెడ్ బై గార్డియన్ తల్లి 1వ వాది లక్ష్మీ ప్రసన్న గొల్లపల్లి గ్రామం, నందలూరు మండలం, అన్నమయ్య జిల్లా.

...వాదులు

వర్సెస్

తాళ్లూరి రవి తండ్రి సుబ్బారాయుడు, డోర్ నెంబర్ 4/34 ఎ, ఊటుకూరు వెంకటంపల్లి గ్రామం, పుల్లంపేట మండలం, అన్నమయ్య జిల్లా. ...ప్రతివాది

వాదులు, ప్రతివాది పైన భరణమనకు రావాల్సిన మొత్తమును చెల్లించమని దావా దాఖలు చేసియుంటున్నారు. సదరు విషయమై ప్రతివాదికి ఆక్షేపణలు ఉన్నయెడల 10.11.2023 తేదీ ఉదయం 10:30 గంటలకు పై కనిన కోర్టులో హాజరై మనవి చేసుకోగలరు. లేనంతట పరోక్షమందు తీర్మానించబడునని ఖండితముగా తెలపడమైనది

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//
పి. వల్లభరావు
వాదులపరం అడ్వకేట్

మహారాజశ్రీ రాజంపేట జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.342/2023 in O.S:138/2023

1.తాళ్లూరి లక్ష్మీ ప్రసన్న భర్త రవి
2.తాళ్లూరి చైతన్య తండ్రి రవి
3.తాళ్లూరి యశ్వంత్ తండ్రి రవి
2, 3వాదులు మైనర్లు రిప్రజెంటెడ్ బై గార్డియన్ తల్లి 1వ వాది లక్ష్మీ ప్రసన్న గొల్లపల్లి గ్రామం, నందలూరు మండలం, అన్నమయ్య జిల్లా.

...పిటిషనర్లు/వాదులు

వర్సెస్

తాళ్లూరి రవి తండ్రి సుబ్బారాయుడు, డోర్ నెంబర్ 4/34 ఎ, ఊటుకూరు వెంకటంపల్లి గ్రామం, పుల్లంపేట మండలం, అన్నమయ్య జిల్లా. ...రెస్పాండెంట్ /ప్రతివాది

పిటిషనర్లు, రెస్పాండెంట్ పైన షెడ్యూల్ దాఖలా ఆస్తిని ఎలాంటి పరాదీనము చేయకూడదని పిటీషన్ దాఖలు చేసియుంటున్నారు. సదరు విషయమై రెస్పాండెంట్‌కు ఆక్షేపణలు ఉన్నయెడల 10.11.2023 తేదీ ఉదయం 10:30 గంటలకు పై కనిన కోర్టులో హాజరై మనవి చేసుకోగలరు. లేనంతట పరోక్షమందు తీర్మానించబడునని ఖండితముగా తెలపడమైనది

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//
పి. వల్లభరావు
పిటిషనర్ పరం అడ్వకేట్

IN THE COURT OF JUNIOR CIVIL JUDGE, NANDALUR

O.S.No. 112/2020

1. Lebaku Pujitha, D/o Narasimha Reddy.
2. Lebaku Deepika, D/o Narasimha Reddy,
Both are residing at D.No. 2/85, Nalladimmaya palli, H/o Lebaka Village, Nandaluru Mandal, Annamaiah Dist. ...Plaintiff

Vs

D4) Kodaluri Lakshmi Narasamma, W/o Krishna Reddy
D5) M.Savitramma, W/o Narasimha Reddy,
Both are S.C. Colony, Nalladimmayapalli, H/o Lebaku Village, Nandaluru Mandal, Annamaiah Dist. ...Defendants Nos 4&5

NOTICE

పై నెంబరు దావాలో భాగపరిష్కారమునకు వాదులు, ప్రతివాదులుపై దావా దాఖలు చేసి వున్నారు. 4,5 ప్రతివాదులు నోటీసుకు గాను 20.11.2023 తేదీన వాయిదా వున్నది. 4వ,5వ ప్రతివాదులకు ఆక్షేపణలున్న యెడల పై కోర్టులో ఉదయం గం.10.30 లకు వాయిదాకు హాజరయి తెలుపుకొనవచ్చును. లేనంతట పరోక్షములో ఎక్సుపార్టీగా తీర్మానించబడును.

//By Order of the Court//
V.RAMA MOHAN
N.V.NARASIMHA REDDY
Advocates, Kadapa.